269) పాడి/సామ

ప॥ దేవరచిత్తం దివ్యనిధి । దేవ నిర్మిత విధి యవధానం ॥

చ॥ అతివలు నాట్యంబాడేదరు నీవు- । న్నతిమెఱయుచు నున్నారిదివో ।
ప్రతినలతో రంభయు, మేనకయును । ధృతి కరుణాంబుధి ధీయవధానం ॥

చ॥ గానవిద్య తమకంబున వినుమని । కానుకలివె సురకాంతలవి ।
కానుపించురో గంధర్వసతులును । ధీనత పంపును ధీయవధానం ॥

చ॥ పర్యంకంబున బవళించెదవో । సిరుల విభవములజెలంగెదవో ।
తిరువేంకటగిరి దేవయన్నిట । తిరమందితివిటు ధీయవధానం ॥